నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

గురువారం 27 జులై 2023

భిక్షాటన చేస్తున్న బాలుడి అప్పగింత

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని సాటాపూర్ గేటు ప్రాంతంలో బుధవారం ఉదయం 9గంటల సమయంలో రిషి (8) అనే బాలుడు భిక్షాటన చేస్తుండగా దుబ్బాతాండ సర్పంచ్ దశరథ్ గుర్తించి ఎడపల్లి పోలీస్‌స్టేషన్లో అప్పగించారు. కాగా.. బాలుడి పూర్తి వివరాలు తెలియరాలేదని ఎడపల్లి పోలీసులు తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుంచి బాలుడిని నిజామాబాద్ ఐసీడీఎస్ కార్యాలయ అధికారులకు అప్పజెప్పినట్టు ఎస్సై విక్రం తెలిపారు.



జిల్లా పౌర సరఫరాల అధికారిగా మల్లికార్జున్ బాబు

నవతెలంగాణ-తాడ్వాయి

కామారెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారిగా మల్లికార్జున్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతవరకు భద్రాద్రి కొత్తగూడెంలో డి.ఎస్.ఓ.గా పని చేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. సహాయ పౌర సరఫరాల అధికారిగా నిత్యానంద్ కూడా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతవరకు పనిచేసిన ఏ.ఎస్.ఓ. వెంకటేశ్వర్లు నిజామాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ఇంతవరకు నల్గొండలో పనిచేసిన నిత్యానంద్ కామారెడ్డికి బదిలీపై వచ్చారు.



ప్రయివేటు వ్యక్తులతో పనిచేయించొద్దు

పలుచోట్ల పనులను అడ్డుకున్న జీపీ పారిశుధ్య కార్మికులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకుంది. అయితే పలుచోట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు పోటీ కార్మికులతో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రయత్నించగా.. సమ్మెలో ఉన్న కార్మికులు ఆ పనులను అడ్డుకున్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని ధర్నాచౌక్‌లో పారిశుధ్య కార్మికులు, సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె 21 రోజుకు చేరుకుంది. కాగా మంగళవారం వారంత సంత కావడంతో సంతలో ఉన్న చెత్తను శుభ్రం చేయించడానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రైవేట్ కూలీలను పనుల్లోకి పంపారు. అది గమనించిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు జంగం గంగాధర్‌తో పాటు, జీపీ కార్మికులు ప్రైవేట్ కూలీలను అడ్డుకున్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు 15 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నారని వారి పొట్ట కొట్టకొట్టవద్దని సూచించారు. ప్రైవేట్ కూలీలచే పనులు చేస్తుండగా కార్మికులు, సిబ్బంది అడ్డుకుని వారి కాళ్ళను కడిగి తలపై పువ్వులు వేసి వారిని వెనుకకు పంపారు. కార్యక్రమంలో ఎడపల్లి మండల జేఏసీ కన్వీనర్ గంగరాజు, కుంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి : ప్రయివేటు కూలీ కాళ్లు కడిగి పువ్వులు వేస్తున్న కార్మికులు

వర్ని, రుద్రూర్ మండలాల్లో అడ్డుకొన్న కార్మికులు..

వర్ని : వర్ని మండలంలోని ఎస్ఎన్‌పురం జీపీ ట్రాక్టర్‌లకు కార్మికులు అడ్డంగా కూర్చొని అడ్డుకొన్నారు. దీంతో గంట పాటు సర్పంచ్‌లకు, జీపీ సెక్రటరీ, కార్మికులకు వాగ్వాదం చోటుచేసుకుంది. రుద్రూర్ మండల కేంద్రంలో ప్రయివేటు వ్యక్తుల పనిని కార్మికులు అడ్డుకున్నారు.

కార్మికుల వంటావార్పు, అంబేద్కర్ విగ్రహానికి వినతి..

రెంజల్ : పారిశుధ్య కార్మికులు సమ్మెలో భాగంగా వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్మికులందరూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పసివుద్దీన్, సాయిలు, యాదగిరి, నిస్సార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ టౌన్ : పట్టణంలో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ కార్మిక సంఘం అధ్యక్షురాలు రేఖ, కార్మికులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి..

రాజంపేట్ : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం కలెక్టర్ ఆఫీస్ వద్ద చేపట్టే ధర్నాను గ్రామపంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు జంగం బద్రాప్ప, కార్యదర్శి పడమటి సోపాన్, ఉపాధ్యక్షుడు కిసారి ప్రశాంత్, కోశాధికారి గంగాధర్ కార్మికులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు..

వర్ని : రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల హామీలు అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ బాబా, సీనియర్ నాయకులు గంగప్రసాద్, బోయిడీ లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 21వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె ఆగదని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ జిల్లా నాయకులు నీలం వెంకటేష్, కార్యదర్శి నర్సింలు జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, రూ.26 వేల వేతనాన్ని, పీఎఫ్, ఈఎస్ఐ, ఆరోగ్య భద్రత కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులు యాదగిరి, మండలాధ్యక్షులు శ్యామ్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పనులను అడ్డుకునేందుకు వెళ్తుండగా.. కార్మికులకు గాయాలు..



కోటగిరి : మండలంలోని ఎత్తొండ గ్రామంలో ప్రైవేట్ కార్మికులతో పని చేయిస్తున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్మికులు వారిని అడ్డుకోవడానికి కోటగిరి నుంచి ఎత్తొండ వెళ్లే మార్గంలో ఎత్తొండ వాగు వద్ద వారి ద్విచక్ర వాహనాలకు కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి గ్రామ పంచాయతీ కార్మికులు గాయాలుపాలయ్యారు. దీంతో వారిని బోధన్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. గ్రామ పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నప్పటికీ కావాలనే సమ్మెను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకు న్నారని గ్రామపంచా యతీ మండల అధ్యక్షులు రాజేశ్వరి తెలిపారు.





వర్ని : ట్రాక్టర్‌కు అడ్డంగా కూర్చున్న కార్మికులు



రెంజల్ : వంటావార్పు చేసి భోజనాలు చేస్తున్న కార్మికులు



కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

మణిపూర్ హింస.. కార్పొరేట్ల కోసమే

- సహజ వనరులను దోచిపెట్టే కుట్ర
- రిజర్వేషన్ల పేరుతో కుకీలు, మైతేయిల మధ్య విద్వేషాలు సృష్టి
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్/తాడ్వాయి

సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే కుట్రలో భాగంగానే మణిపూర్‌లో రిజర్వేషన్ల పేరుతో హింసను మోడీ సర్కారు సృష్టించిందని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఐద్వా, వృత్తిదారుల సంఘం నేతలు విమర్శించారు. మణిపూర్ ఘటనపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. 'మణిపూర్‌లో హింసను అరికట్టాలి, సాధారణ పరిస్థితులను కల్పించాలి' అని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం నూర్జహాన్, పెద్ది వెంకట్రాములు, వెంకటేష్, సుజాత, కృష్ణ మాట్లాడుతూ.. 30 లక్షల జనాభా ఉన్న అంతర్జాతీయ సరిహద్దు గల రాష్ట్రంలో హింసను నివారించలేని డబుల్ ఇంజిన్ సర్కారు ఎందుకని ప్రశ్నించారు. కార్పొరేట్, ఆర్ఎస్ఎస్ శక్తులు మణిపూర్ రాష్ట్రంలో ఆధిపత్యభావజాల శక్తులకు కొమ్ముకాస్తూ హింసను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. అక్కడ జరుగుతున్న హింస కుటుంబం కోసమే, భూమి కోసమే, సరిహద్దు వివాదంతోనే కాకుండా బీజేపీ హిందూత్వ వాదంతో ప్రేరేపించిన హింసాకాండ అన్నారు. విలువైన సహజ వనరుల మీద కన్నేసి తెగలైన కుకీలు, నాగాల హక్కుల మీద దాడి చేస్తున్నదన్నారు. అక్కడ జరుగుతున్న మతోన్మాద చర్యలు, మహిళలపై లైంగిక దాడులను, హింసను బయటి ప్రపంచానికి తెలియకుండా చేయడంలో భాగంగానే ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపేసిందని విమర్శించారు. ఓవైపు ప్రపంచ దేశాల వేదికపై భారతదేశం ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు అని చెబుతున్న మోడీ.. మణిపూర్ ఘటనపై పార్లమెంట్‌లో చర్చించాలంటే ఎందుకు పారిపోతున్నారని నిలదీశారు. బీరేన్‌సింగ్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలకు, గిరిజనులకు ప్రత్యేకంగా ఉన్న హక్కులన్నింటినీ తొలగిస్తూ పోతున్నదని విమర్శించారు. బీజేపీ చెబుతున్న దేశభక్తి, భారత్‌మాతాకి జై నినాదాలన్నీ బూటకమేనని ప్రస్తుత ఘటనలను చూస్తే ఇట్టే అర్థమవుతున్నదన్నారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు కటారి లావణ్య, సీఐటీయూ జిల్లా నాయకులు రాములు, వృత్తిదారుల సంఘం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి..

తాడ్వాయి : మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ ఆఫీస్ ముందు మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌ను అగ్ని గుండంలా రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం మార్చిందని, అక్కడ మహిళలకు, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 3నెలలు పైగా రెండు తెగల మధ్య ఘర్షణలు జరుగుతున్నా చోద్యం చూస్తూ ఉండటం దుర్మార్గమన్నారు. ఇలాంటి ఘర్షణలు చేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి తప్పకుండా వచ్చే ఎన్నికలో ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ నాయకుడు మోతీరాం నాయక్, నాయకులు అరుణ్, ప్రకాష్, శ్రీనివాస్, మధు, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : కామారెడ్డి మున్సిపల్ ఆఫీస్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

సీఐటీయూలో భారీగా చేరిక



సీఐటీయూలో చేరుతున్న పలువురు కార్మికులు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)లో మల్లారెడ్డి టెలిఫోన్ బీడీ సెంటర్‌కు సంబంధించిన 52 బ్రాంచ్‌లోని టేకేదారులు, 3000 మంది బీడీ కార్మికులు సీఐటీయూ పోరాటానికి ఆకర్షితులై సీఐటీయూలో చేరినట్టు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో టేకేదారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథం, స్టేట్ జెంట్ సెక్రెటరీ మంగలు పల్లి దేవదాసు, స్టేట్ కమిటీమెంబర్ గాలి నారాయణ, టెలిఫోన్ బీడీ దోమకొండ సెంటర్ అధ్యకులు శ్రీనివాస్, సెక్రెటరీ మహాదేవ్, శంకర్, ముత్తయ్య, ముజాహిద్, 52 మంది పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇండ్లు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని చవణి తండా, అంజనీ గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయి. ప్రభుత్వాన్ని పంపించి నష్టపరిహారం ఇప్పించాలని దీనంగా వేడుకుంటున్నారు.

ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి

- జడ్పీ డిప్యూటీ సీఈవో రాజన్

నవతెలంగాణ-బోధన్

మరో రెండు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ప్రభుత్వ హెచ్చరిక నేపథ్యంలో మంజీర నదికి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, దాంతో సమీప గ్రామాల ప్రజలను ముంపునకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా అప్రమత్తం చేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సాలుర మండలంలోని మంజీర నదిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు మంజీరా నీటి ప్రవాహాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అనంతరం సాలురాలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో పర్బన్న, ఎంపీఓ మధుకర్, పంచాయత్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు సురేష్ పటేల్ ఉన్నారు.

లేనిది ఉన్నట్టు చూపించే యత్నం

- డీఎల్పీవోను నిలదీసిన గ్రామస్తులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని భవానిపేట గ్రామంలో లేని ఇంకుడు గుంతలు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేసిన అధికారులను గ్రామస్తులు బుధవారం నిలదీశారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్వచ్ఛ సర్వేక్షన్‌కు భవానిపేట ఎంపికైనందున ఎల్లారెడ్డి డీఎల్పీఓ సురేందర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ క్రమంలో రాష్ట్ర అధికారి సునీల్ గౌడ్‌కు చూపడానికి అధికారులు తాత్కాలికంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. గ్రామంలో మరుగుదొడ్లు వాడుతున్నారని ప్రజలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంకుడు గుంతలు లేకుండా ఉన్నట్లుగా, గదుల్లో ఫ్యాను లేకున్నా ఉన్నట్లుగా గ్రామస్తులు చెప్పాలని కిందిస్థాయి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఫ్యాను పనిచేయడం లేదని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురాగా.. అధికారులు 'నీకు బుద్ధుందా. అవి పనిచేస్తున్నట్లు చెప్పాలి' అని అధికారులు గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె దావఖానముందు కంకర, ఇటుకలు, ఇసుక పోసి సున్నం వేసి రంగులు దిద్ది ఫోటోలు దిగడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని లేని ఇంకుడు గుంతలు ఎందుకు ఉన్నట్లుగా ఫోటోలు దిగుతున్నారని ఉన్నత స్థాయి అధికారులకు ఎందుకు చూపిస్తున్నారని గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. దీంతో గ్రామస్తులు, అధికారులకు మధ్య వాగ్వివదం చోటుచేసుకుంది. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిన అధికారులు లేనిది ఉన్నట్లు ప్రభుత్వానికి తప్పుడు నివేదిక అందిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పై అధికారులు స్పందించి ఇక్కడ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత

ఈవీఎంలపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

నవతెలంగాణ-తాడ్వాయి

ఈవీఎం యంత్రాల ప్రచారంపై రాజకీయ పార్టీల నాయకులు గ్రామాలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కామారెడ్డి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3వ తేదీలలో ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో 1500 మంది కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసుకునే వీలుందని అన్నారు. జిల్లాలో 790 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బి.ఎల్.ఓ.లకు శిక్షణ ఇచ్చామని చెప్పారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 95 శాతం ఓటర్ల జాబితాకు ఆధార్ అనుసంధానం అయ్యిందని తెలిపారు. 2023 ఆగస్టు 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితా విడుదల అవుతుందని, ఆ జాబితా ప్రకారమే వచ్చే ఎన్నికలు జరుగుతాయని అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని ఈ.వి.ఎం ప్రదర్శన కేంద్రాన్ని కలెక్టర్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటింగు యంత్రాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు నరేందర్, అనిల్‌కుమార్, సురేష్, కాసిం అలీ, బాలరాజు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

భార్యభర్తల దారుణ హత్య

- కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం రైతునగర్‌లో ఘటన
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్(బీర్కూర్)

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని రైతునగర్ గ్రామంలో భార్యభర్తలు నారాయణ గుప్తా (75), అతని భార్య సుశీల (65) బుధవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యారు.



వివరాలు మెయిన్‌లో..

బీడీ కార్మికులకు కురుకురేలను అంటగట్టం

- హామీ ఇచ్చిన యాజమాన్యం
- కంపెనీ యాజమాన్యంతో సీఐటీయూ చర్చలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

బలవంతంగా బీడీ కార్మికులకు కురుకురేలను అంటగట్టబోమని బీడీ యాజమాన్యం హామీనిచ్చిందని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు.



వివరాలు మెయిన్‌లో..

ఎస్సారెస్పీకి జలకళ.. కేసీఆర్‌తోనే సాధ్యం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఘనంగా 'శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 60 వసంతాలు వేడుక'

నవతెలంగాణ-మెండోరా

ఎస్సారెస్పీకి జలకళ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని శ్రీరామ్‌సాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టి నేటికి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ప్రాజెక్టు వద్ద 'శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 60 వసంతాలు వేడుక' కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు మెయిన్‌లో..

12న టెక్నికల్ టీచర్స్ పరీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టెక్నికల్ టీచర్స్ పరీక్ష హైదరాబాద్ సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగము వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ (లోయర్ గ్రేడ్) థియరీ పరీక్షలు 42 రోజుల ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి, ఇంతకు ముందు ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఆగష్టు 12న పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్ సైకాలజీ స్కూల్ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మెథడ్స్ ఆఫ్ టీచింగ్ జనరల్ మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు, మెథడ్స్ ఆఫ్ టీచింగ్ స్పెషల్ 3.30 నిమిషాల నుండి 4.30 నిమిషాల వరకు నిర్వహిస్తామని తెలిపారు.

ప్రొసీడింగ్స్ కాపీలు అందజేత



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో పలు కుల సంఘ భవనాలకు రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ వేముల ప్రశాంతి రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. బుధవారం వేల్పూర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మండలంలోని 30 కుల సంఘాల భవనాల నిర్మాణం కోసం రూ. కోటీ 22 లక్షల విలువగల ప్రొసీడింగ్స్ కాపీలు సంబంధిత సంఘాల నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల బద్దం చిన్నారెడ్డి, ఎంపీటీసీ పిప్పెర అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలు భేష్

- ప్రశంసించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందిస్తున్నారని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశంసించారు. పేదలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. జనరల్ ఆసుపత్రిలో రూ.1.95 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫైర్ సేఫ్టీ సిస్టం పనులకు మంత్రి, జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మేయర్ నీతూకిరణ్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. జోస్ ఆలుక్కాస్ జ్యూవెల్లరీ సంస్థ రోగుల సేవల కోసం ఆసుపత్రికి వితరణ చేసిన సుమారు రూ.30లక్షల విలువ చేసే బస్సును ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు సమకూర్చిన సంచార అంబులెన్స్‌ను, జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమ్యులేషన్ వర్క్ షాప్ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవలందిస్తూ నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే మంచి పేరు పొందిందని అన్నారు. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తూ, తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డయాగ్నొస్టిక్ విభాగం అందిస్తున్న అత్యుత్తమ సేవలకు గాను న్యాక్ అక్రిడిటేషన్ గుర్తింపు లభించడం పట్ల మంత్రి అభినందించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ప్రతిమరాజ్ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమెకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శన్, డిసిఎంఎస్ చైర్మన్ మోహన్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు బుస్సా ఆంజనేయులు, తోట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి



బస్సును ప్రారంభిస్తున్న మంత్రి

టీడీపీని ప్రజలు ఆదరిస్తున్నారు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టీడీపీని ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం నిజామాబాద్ నగరంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ 13వ డివిజన్ సారంగాపూర్ ఏరియా, స్థానిక మైనారిటీ నాయకులు ఫిరోజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి, వ్యాపార సముదాయాల్లో తిరిగి టిడిపి ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇంఛార్జి వినోద్ కుమార్ మాట్లాడుతూ... పేద ప్రజల కోసం ఆనాడు తెలుగుదేశం పార్టీ రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిందని, మైనార్టీ సోదరులకు ఎన్నో సహాయ సహకారాలు అందజేశారని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్రన్ని కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాల్లో బంధించారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిలేదు అని అన్నారు.కార్యక్రమంలో కల్లేడ గంగాధర్,మైనారిటీ అధ్యక్షులు అహ్మద్, శంకర్ ముదిరాజ్, అర్సపల్లి అశోక్, నవటే నర్సయ్య,కలిమ్, ఇమ్రాన్ చహుష్, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ ఆవశక్యతను వివరిస్తున్న నాయకులు

మణిపూర్ ఘటనపై నోరువిప్పని మోడీ

- సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్



మాట్లాడుతున్న ప్రభాకర్

నవతెలంగాణ-సిరికొండ

ఈశాన్య రాష్ట్రాల్లోని వనరులను కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకే పాలకులు జాతుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్నారని, 79 రోజులుగా నోరు విప్పని ప్రధాని మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు మణిపూర్ లో ఇంత గోరమ అని అడగటం సిగ్గుచేటని సీపీఐ ఎం.ఎల్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మణిపూర్ మహిళలపై అత్యాచారం చేసిన దోషులను, మారణహోమంకు కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... పాలకులు అధికారం, వనరుల కోసం ప్రజల మధ్య, జాతుల మధ్య ఘర్షణలు సృష్టిస్తూ మారణహోమానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే ఇంటర్నెట్ సౌకర్యాన్ని నిలిపివేశారన్నారు. మణిపూర్‌కు బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా చేసి హత్యల పరంపర కొనసాగించారన్నారు. ఒరిస్సాలో కూడా ఖనిజవనరులను కబ్జా చేసేందుకు ప్రయత్నించగా అక్కడి ఆదివాసీలు తిరగబడ్డారని గుర్తు చేశారు. అంతర ఘర్షణలను సాకుగా చూపుతూ ఆదివాసి అనుకూల చట్టాలను రద్దు చేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మణిపూర్ ఊచకోతలపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరారు. దేశ సంస్కృతీ, సంప్రదాయాలు, దేశభక్తి గురించి మాట్లాడే మోడీ పాలనలో సమాజం తలదించుకునే ఘటనలకు బాధ్యత వహిస్తూ సిగ్గుతో పాలకులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.వాట్సాప్ యూనివర్సిటీ లో తప్పుడు వార్తలను క్రియేట్‌చేసి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం కార్యదర్శి,బి.బాబాన్న, ఎం. ఆర్. పి. ఎస్ జిల్లా కోఆర్డినేటర్ సంజీవ్, మండల అధ్యక్షులు నక్క. రాజేందర్,నాయకులు దీపక్, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్, పీవైఎల్ జిల్లా నాయకులు అనీష్, ఏఐపీకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సాయరెడ్డి, జిల్లా నాయకులు బి.కిశోర్, ఇ రమేష్, కట్ట. రాములు, బల్ రెడ్డి,పివైఎల్ నాయకులు సంతోష్, మనోజ్, అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు సర్పంచ్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ సర్పంచ్ లహరి ప్రవీణ్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ప్రతిమరాజ్ బాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా కేక్ కట్ చేసి పుష్పగుచ్ఛం ఇచ్చి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధితోపాటు రోగుల పట్ల సహృదావంతో మెలుగుతూ రాష్ట్రంలోనే ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు ప్రశంసించారు. ప్రవీణ్, అరుణ్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఉప సర్పంచే ట్రాక్టర్ డ్రైవర్‌గా చెత్త సేకరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఒకవైపు పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టడం, మరోవైపు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడం ఇండ్లలో చెత్త నిల్వతో ప్రజలు ఇబ్బందులు పడడాన్ని గమనించిన గ్రామ ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్‌కు డ్రైవర్ గా మారి పారిశుధ్య పనులను పూర్తి చేశారు. మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో బుధవారం ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్ తాను ప్రజాప్రతినిధిని అన్న విషయాన్ని పక్కన పెట్టి చెత్త సేకరణ ట్రాక్టర్‌ను తీసుకొని అన్ని వీధుల్లో తిప్పుతూ ఇండ్లలోని చెత్తను సేకరించారు. ప్రతీ ఇంటి వద్ద ట్రాక్టర్ ఆపి చెత్తను సేకరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను ఆరు బయట వేయవద్దని గ్రామస్తులను కోరారు. సేకరించిన చెత్తను డంప్ యార్డుకు తరలించారు. పలు అంశాలలో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించిన హాస కొత్తూర్ గ్రామంలో ఉప సర్పంచ్ రాజేశ్వర్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ చెత్తను సేకరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ట్రాక్టర్ నడుపుతున్న ఉపసర్పంచ్

28న విచారణకు ఆదేశం

నవతెలంగాణ-ఏర్గట్ల

గుమ్మిర్యాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తికి ఛైర్మన్ బాధ్యతలు అప్పగించక పోవడంతో సదరు వ్యక్తి లోకాయుక్త కోర్టును ఆశ్రయించారు. కేసును స్వీకరించిన కోర్టు ఈ నెల 28న కోర్టుకు హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది.

బాసర సూసైడ్ స్పాట్‌లో ఇనుప కంచెకోసం మంత్రికి వినతి

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ గోదావరి సూసైడ్ స్పాట్ వద్ద ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని సర్పంచ్ కొట్టాల లహరి ప్రవీణ్ మంత్రి ప్రశాంత్ రెడ్డికి బుధవారం జిల్లా కేంద్రంలో విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన ఎసిపి కిరణ్ కుమార్‌తో చర్చించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ ద్వారా పట్టణానికి చెందిన 33వ వార్డుకు చెందిన షికారి శ్రీనివాస్ కూతురుకు కల్యాణ లక్ష్మి 100116 అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్గిల్ వీరులకు నివాళ్లు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ న్యాయస్థానం బార్ అసోసియేషన్‌లో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరులకు బుధవారం నివాళు లర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సరసం చిన్నారెడ్డి అధ్యక్షతన కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొంది అమర జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించి మౌనం వహించారు. కార్యక్రమంలో బార్, ఉపాధ్యక్షుడు సెరియల జగన్, గ్రంథాలయ కార్యదర్శి తుమ్మ సుకేష్, సీనియర్ న్యాయవాదులు భూపతి రెడ్డి, తులసి దాస్, మెహన్, కాందేశ్ శ్రీనివాస్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న న్యాయవాదులు

రాజర్షి సాహెూ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాజర్షి సాహెూ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని రిజర్వేషన్ డే జరుపుకున్నారు. బ్రిటీష్ కాలంలోనే కొల్హాపూర్ సామ్రాజ్యానికి అధిపతిగా వ్యవహరించి సమన్యాయం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అన్ని వర్గాల అభివృద్ధి, ఉచిత నిర్బంధ విద్య, బడుగు బలహీన వర్గాలకు 50శాతంపైగా రిజర్వేషన్లు అమలు పరిచి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని లక్ష్మీ నారాయణ కొనియాడారు. ఇప్పటి ప్రభుత్వాలు, పార్టీలు నాయకులు సమసమాజ అభివృద్ధికోసం సహెూ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూర్యసాయిబాబా, సాయి పవన్, మల్లేష్, శ్రీనివాస్, రాఘవేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే

- కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి

నవతెలంగాణ-మెండోరా

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం మొదలుపెట్టి నేటికీ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు వద్ద వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ...గోదావరి నదిపై మొదటిగా కట్టిన శ్రీరామ్ ప్రాజెక్టు తెలంగాణ వ్యాప్తంగా పంటల సాగుకు నీరు లేక బీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిందన్నారు. 10 లక్షల ఎకరాల సాగు భూమిని సాగు చేయుటకు ప్రారంభించిన ప్రాజెక్టు ఇవ్వాలా 18 లక్షల సాగు భూమికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నీరు అందించే మహత్తరమైన ప్రాజెక్టుగా నిలిచిందని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ 1963లో ఈ ప్రాజెక్టును ప్రారంభించి రైతులను ఆదుకునేందుకు నిర్దిష్టమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కేవలం సాగునీరే కాకుండా విద్యుత్ కేంద్రంలో 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కి తోడ్పతూ నిర్మల్ ఆదిలాబాద్ నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు తాగునీటి ని అందిస్తోంది అని అన్నారు. నిజంగా కాలేశ్వరం ప్రాజెక్టు నుండి రిఫర్స్ పంపింగ్ ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి నీళ్లు తీసుకువచ్చి మూడు పంటలకు సాగునీరును అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం జూన్ నెలలో పంటలు వేసిన నుండి రెండు నెలలుగా వర్షాలు కురవకపోయినా ఒక చుక్క నీరు కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎస్ఆర్ఎస్పీలోకి రివర్స్ పంపింగ్ ద్వారా ప్రాజెక్టులోకి కనీసం రెండు టీఎంసీల నీరును నింపని ప్రభుత్వం పంటల సాగుకు నీరు అందిస్తున్నామని చెప్పుకుంటున్నారని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కింద ఎత్తిపోతల పథకాలు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని, వాటిద్వారానే రైతులకు సాగునీరు అందుతుందని అన్నారు. రాబోయే కాలంలో కూడా రైతులకు అండగా నిలుస్తూ రైతు కుటుంబాలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే అనిమీడియా సముఖంగా వెల్లడించారు. కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి , పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

సంక్షేమ హాస్టళ్లకు నిధులివ్వాలి

- జీపు జాతాలో ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు యాత్ర బుధవారం మండలకేంద్రానికి చేరుకుంది. ఈసందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ ఆర్మూర్, నవీపేట్ జీపు యాత్రలో భాగంగా ఎస్సీ, బీసీ వసతి గృహాలను సందర్శించగా వర్షాల వల్ల వసతి గృహాలు శిథిలావస్థలోకి చేరాయని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు నిద్రమత్తుని వీడి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని లేనియెడల భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, నాగరాజు, మహేష్ దీపిక, జవహర్, సాయికుమార్, సంధ్యారెడ్డి, అరవింద్, శివ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ విగ్రహంవద్ద నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ఐక్యపోరాటాలతో రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుదాం

- రేపు కలెక్టర్ కార్యాలయాలవద్ద ఆందోళన
- 21వరోజుకు చేరిన జీపీ కార్మికుల నిరవధిక సమ్మె
- కమ్మర్‌పల్లిలో భిక్షాటన
- మోపాల్‌లో మండల కార్యాలయం వద్ద ధర్నా

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి:పంచాయతీ కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తక్క అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మికులు భిక్షాటన చేపట్టారు. సత్యక్క కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ...మల్టీపర్పస్ విధానం వల్ల కారోబార్, బిల్ కలెక్టర్ల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు 21 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం తనకు పట్టనట్టుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులు దశాబ్దాలుగా వెట్టిచాకిరి చేస్తున్నారని అలాంటి కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పెడచెవిన పెట్టి, కార్మికుల సమ్మె విరమణకు కృషి చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతానికి, పంచాయతీ కార్మికుల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది కౌడ పోచయ్య, గంగా పోచయ్య, గంగ సాయిలు, సాధిరేం నరసయ్య, మైలారం బాల, కౌడ నర్సు, కారోబర్లు తలారి రాజేశ్వర్, బాజే సాహెబ్, వెంకటరమణ, సురేష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తూ కపట ప్రేమను చూపిస్తూ వెట్టి చాకిరి చేయిస్తూ వారి శ్రమను దోస్తునారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను దేవుళ్లుగా కొలుస్తూ వాళ్ళ కాళ్ళని కడుగుతూ కపట ప్రేమని చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్మికులకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవో నెంబరు 60 ప్రకారం వేతనాలను పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఒకవేళ కార్మికుడు మరణిస్తే మట్టి ఖర్చుల కింద కనీసం 30 వేల రూపాయలు దహన సంస్కారాలకు అందించాలని అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం అందించాలని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, పంచాయతీ కార్మికులకు దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇకనైనా కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురళి, కిషన్, వెంకన్న, సాయాగౌడ్, కిషన్, మోహన్, కార్మికులు ముత్తన్న, గంగాధర్, భూమయ్య, రవి, రాజేందర్, అశోక్, దుర్గా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల:తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కారోబార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవదిక సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో టీజీకేఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక మారుతి, ఏర్గట్ల మండలాధ్యక్షుడు, కారోబార్ సాయన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్పల్లి : ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులను ఉద్దేశించి సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాట్లాడారు. కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, జీవో నెం :60ని అమలు చేయాలని, ప్రస్తుత జనాభ లెక్క ప్రకారం కార్మికులను నియమించాలని, అన్నారు. చట్ట బద్ధంగా సమ్మె చేస్తుంటే కార్మికులను తొలగిస్తామని బెదిరించడం సిగ్గుచేటన్నారు. సమస్యలను పరిషరించకుండ కాలయాపన చేస్తే కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్తామని అయన హేచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు వెంకన్న, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారం, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, జిల్లా నాయకులు కే. రాజేశ్వర్, ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి బాబన్న జిల్లా నాయకులు కిషోర్, సాయరెడ్డి, పీవైఎల్ జిల్లా నాయకులు అనీష్, జిపి కార్మికులు పాల్గొన్నారు.

మోపాల్:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో ఆయన మాట్లాడుతూ ఒక సారొ చర్చలకు పిలిచి వదిలేయటం మూలంగా గ్రామాలలో రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు. రేపు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద గ్రామపంచాయతీ కార్మికుల ఆందోళన చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అంతకుముందు మోపాల్ మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేశారు. అనంతరం మండల కార్యాలయం వద్ద ధర్నా కొనసాగించారు. కార్యక్రమంలో పంచాయతీ మండల అధ్యక్షులు ధర్మానంద్, మండల నాయకులు సవిత, శ్రీనివాస్, ప్రదీప్, గంగామని, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :జిపి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని ఇందుకు నిరసనగా రేపు చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఐ ఎఫ్ టి య నాయకులు తెలిపారు. సమ్మెపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వెంటనే జేఏసీతో చర్చలు జరిపి జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బి సూర్య శివాజీ, సీఐటీయూ మండల కార్యదర్శి కుతాడి ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరి వేతనాలు 11వ పిఆర్సి జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు 15600, కారోబార్, బిల్ కలెక్టర్, డ్రైవర్లకు రూ.19500 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి భూమన్న పాల్గొని మద్దతు తెలిపారు. ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, నాయకులు పోసాని, కే సాయిలు, గంగారాం, భూలక్ష్మి, రాజు, గంగు, నర్సవ్వ పాల్గొన్నారు.



ఏర్గట్లలో..



మోపాల్‌లో..



ధర్పల్లిలో..

పల్లె ప్రగతి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-రెంజల్

గ్రామంలో పల్లె ప్రగతి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిని సారించాలని సర్పంచ్ పాముల సాయిలు కోరారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, కంపోస్ట్ ఎరువుల తయారీ, క్రీడా ప్రాంగణం, సోఫిట్స్, లాంటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పాలకవర్గ సభ్యులకు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలించాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్, పాలకవర్గ సభ్యులు పిట్ల పోసాని, సందీప్, సుశీల, నడిపి సాయిలు, అంగన్వాడీ టీచర్ సరోజ, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ మహేష్ తదితరులున్నారు.

మాదిగల విశ్వరూప బహిరంగ సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు రెండో వారంలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి శనిగరపు మురళి కృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, ఏఆర్పీ క్యాంపు గ్రామాలల్లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశాలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ వర్షకాలం పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మిగారి భూమయ్య, బోధన్ నియోజకవర్గం ఇంచార్జి, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సావిత్రి బాయ్, ఎడపల్లి మండలం కో ఇంచార్జి, దొబ్బల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

- ఏడీఏ నూతన్ కుమార్
- పెద్దతడుగూర్ శివారు పంటల పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్/పెద్దకొడప్‌గల్

పంటలను కాపాడేందుకు అధికారుల సూచనలు పాటించాలని ఏడీఏ నూతన్ కుమార్ అన్నారు. మండలంలోని పెద్దతడుగూర్ శివారు పంటలను పరిశీలించారు. సోయాబీన్, పత్తి, పెసర, మినుము, కంది, వరి పంటలను పరిశీలించారు. సోయాబీన్, పత్తి పంటలో రసం పీల్చే పురుగులను గమనించారు. పురుగుల నివారణ కోసం అధికారులు సలహాలు, సూచనలు పాటించాలని ఏడీఏ వ్యవసాయ రైతులకు సూచించారు. దీని నివారణకు అసెటమిప్రిడ్ 50 గ్రాములు ఎకరాకు లేదా ట్రైము తక్సాన్ 50గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు.



పంటలు పరిశీలిస్తున్న ఏడీఏ

అదేవిధంగా ఫాస్పరస్ సోలుబిలైజింగ్ పీఎస్‌బీ వాడకం గురించి రైతులకు వివరించారు. పీఎస్‌బీ భూమిలో ఉన్న కరగని భాస్వారాన్ని కరిగే విధంగా మార్చి మొక్కకు అందిస్తుందని, దీని వలన ఫాస్పరస్ ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చుని వివరించారు. అదేవిధంగా కలుపు మందుల వాడకం గురించి రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ సతీష్ చిద్రావర్, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షులు జక్కు గంగారాం, రైతులు పైడాకుల సంగ్రం, రమేష్, నాగ్‌నాథ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి..

పెద్దకొడప్‌గల్ :మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారి నదీమ్ ఉద్దీన్ సాయా, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో పంటలను నీటితో నిండిపోయే పరిస్థితి ఉందని, దీంతో చెనులో నీళ్లు నిల్వ ఉండకుండా నిండిన వెంటనే చెనులో నుంచి నీళ్లను పూర్తిగా తీసివేయాలని రైతులకు సూచించారు. అంతేకాకుండా రసం పీల్చే పురుగుల నుంచి పంటలను కాపాడుకోవాలంటే మోనోరెసిపేట్ మందులను వాడి పంటలను కాపాడుకోవాలని రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.

ఎడపల్లి బీజేపీ మండలాధ్యక్షులుగా కోల ఇంద్రకరణ్



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని పోచారం సర్పంచ్ కోలా ఇంద్రకరణ్‌ను బీజేపీ ఎడపల్లి మండలాధ్యక్షులుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బస్వా నరసయ్య నియమించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని కోల ఇంద్రకరణ్‌కు అందజేశారు. మండల అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన పోచారం సర్పంచ్ కోల ఇంద్రకరణ్ జిల్లా అధ్యక్షులు బస్వా నరసయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

ఎస్ఐని సన్మానించిన ఎంపీటీసీలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ రూరల్ ఠాణాకు బదిలీపై వచ్చిన ఎస్ఐ ఎన్.నాగనాథ్‌ను బోధన్ మండల ఎంపీటీసీలు బుధవారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బోధన్ బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు సంజీవ్ పటేల్, ఎంపీటీసీలు వెంకటేశం గుప్తా, హన్మంతు, శివకుమార్ తదితరులున్నారు.

జీపీ కార్యాలయ ఆవరణలో పరిశుభ్రత

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని శాఖాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ పరిశుభ్రత కోసం గడ్డి మందు పిచికారీ చేయించినట్టు సర్పంచ్ ఎంకే పటేల్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ అపరిశుభ్రత లేకుండా శుభ్రత కోసం గడ్డి మందు పిచికారీ చేపట్టినట్లు వివరించారు.

ఎస్టీ బాలుర హాస్టల్లో కార్గిల్ విజయ్ దివస్

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ప్రాంతంలో గల ఎస్టీ బాలుర వసతి గృహంలో భారతీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో బుధవారం కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్గిల్ దివాస్ గొప్పతనాన్ని చాటుతూ వీర సైనికులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరత్వాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో సర్పంచ్ బండారు సంజీవులు ఆధ్వర్యంలో ఇంటింటికీ బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారి సంజీవులు, వైస్ ఎంపీపీ ముదాం నర్సింలు, ఎంపీడీవో రాజువీర్, కృష్ణగౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్షకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో తమ పంట పొలాల రోడ్ల మరమ్మతులు జరిపించాలని కోరుతూ రైతులు చేపట్టిన రిలే దీక్ష 29వ రోజుకు చేరుకుంది. రైతులు సమ్మెను విరమింపజేయాలని స్థానిక సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్‌తో పాటు, బీఆర్ఎస్ నాయకులు రఫిక్, సమ్మి, అనిల్, నారాయణ కోరారు. రైతులకు సంఘీభావం ప్రకటించారు. రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశారని, ఇంతటితో దీక్ష విరమించాలని కోరగా, రైతులు పనులు ప్రారంభించేంతవరకు దీక్ష విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

వికలాంగుడికి ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న జడ్‌పీ వైస్ చైర్‌పర్సన్ రజిత

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రానికి చెందిన సాయికుమార్ అనే యువకుడికి మై విలేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, బోధన్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ప్రభావతి బుధవారం ఎడపల్లిలో బాధిత వికలాంగుడికి నగదు రూ.20వేలను జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ రజిత ఎల్లయ్య యాదవ్ అందజేశారు. సాయికుమార్ చిన్న వయసులో ఉన్నప్పుడే పోలియో ద్వారా ఒక కాలు పనిచేయడం లేదు. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదంలో మరో కారు పూర్తిగా విరిగిపోయింది. నడిచే స్థాయిలో లేకపోవడంతో వీల్ చక్రాల బండి, లేదా మూడు చక్రాల మోటార్ సైకిల్ కొనుగోలు కోసం ప్రభావతి మానవతా దృక్పథంతో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ రజితా ఎల్లయ్య యాదవ్ చేతుల మీదుగా సాయికుమార్‌కు అందజేశారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా నిలబడడమే మై విలేజ్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రభావతి అన్నారు. వారి వెంట ఎడపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ తదితరులున్నారు.

హాస్టల్ పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

కామారెడ్డి బీసీ సంక్షేమ హాస్టల్‌ను ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హాస్టల్లో పాత బిల్డింగ్‌తో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని, అదేవిధంగా ధరలు పెరుగుతున్నా మెనూ చార్జీలు ప్రభుత్వం పెంచడం లేదని అన్నారు. అదేవిధంగా రాత్రిపూట వాచ్మెన్ లేక అనేక ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారని తెలిపారు. సీజన్ వ్యాధుల వల్ల విద్యార్థులకు అనారోగ్యాలకు గురవుతున్నా జిల్లా అధికారులు, స్థానిక వార్డెన్ పట్టించుకోవడం లేదని చెప్పారు. హాస్టల్లో ఉన్నటువంటి పదో తరగతి విద్యార్థులకు ఇప్పటివరకు గత సంవత్సరం నుంచి ట్యూషన్ లేదని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని అన్నారు. అదేవిధంగా హాస్టల్ భవనం పైకప్పు పెచ్చులూడుతుందని, వాటికి మరమ్మతు చేయాలని, విష జ్వరాల నుంచి విద్యార్థులకు కాపాడేందుకు వారానికి ఒక్కసారి డాక్టర్ నియమించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బెడ్ షీట్, సరిపడా నోటుబుక్స్, పెట్టెలు, ప్లేట్లు కొత్తవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టల్ సమస్య పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి.శివప్రసాద్, జస్వంత్, స్వాతిక్, రాజ్ రిత్విక్, నర్సింలు, సంపత్ రాజు ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు

నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించాలి

- బీఎస్పీ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించి రైతులను, కార్మికులను ఆదుకుంటామని ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, ఫ్యాక్టరీని తెరిపించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ గైని గంగాధర్, బోధన్ ఇంచార్జ్ సింగాడే పాండు డిమాండ్ చేశారు. బుధవారం బోధన్ పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తుందని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ మూతపడటం వలన వందలాది మంది కార్మికులు, రైతులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి అధికారం రాబోతుందని అన్నారు. ప్రజలు మరో రెండు నెలల్లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బోధన్ నియోజకవర్గ కోశాధికారి రామకృష్ణ, ఎడపల్లి మండల అధ్యక్షులు నాగభూషణం, సాలూర మండల అధ్యక్షులు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బోధన్



ఆర్థికసాయం అదజేస్తున్న బుద్దెరాజేశ్వర్

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సాలూర మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డోంగ్రి లాలయ్య అనే వ్యక్తికి చెందిన ఇంటి గోడ కూలిపోయింది. దాంతో బాధితుడు నిలువ నీడలేక ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. ఈ సమాచారం తెలుసుకున్న రైతు సమితి మాజీ మండల అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్ స్పందించి బుధవారం బాధిత కుటుంబానికి పరామర్శించి రూ.2000 ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం అందించే గృహలక్ష్మి పథకంలో డబుల్ బెడ్ రూం మంజూరు చేయడానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట కాలనీ వాసులు లింబూరి లక్ష్మణ్, చంటి, ఇబ్రహీం, దత్తు ఉన్నారు.

గొర్లు, మేకల పెంపకందారులు ఆర్థికంగా ఎదగాలి

- పశుసంవర్ధక శాఖ ఏడీ వెంకటేష్

నవతెలంగాణ-జుక్కల్

గొర్లు, మేకల పెంపకందార్లు ఆర్థికంగా ఎదగాలని మద్నూర్ పశుసంవర్ధకశాఖ ఏడీ వెంకటేశ్, జుక్కల్ ఇంచార్జి పశువైద్యాధికారి బండివార్ విజయ్ అన్నారు. బుధవారం మండలంలోని హంగర్గ గ్రామంలో సర్పంచ్ బాలమణి హన్మండ్లు ఆధ్వర్యంలో రాయితీ గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీ వెంకటేష్



మాట్లాడుతున్న ఏడీ వెంకటేష్

మాట్లాడుతూ.. గొల్ల, కుర్మ కులస్తులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా రాయితీపైన ఆరు యూనిట్ల గొర్లు పంపిణీ చేశామని, ఎక్కడా లేని విధంగా అందరితో సమానంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, పంపిణీ చేసిన గొర్లను ఎవ్వరూ అమ్ముకోవద్దని, గొర్ల సంతతి పెరిగే విధంగా కృషి చేయాలని రాయితీ పొందిన లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, పశు సంవర్ధక శాఖ అధికారులు, గొల్ల, కుర్మల నాయకుడు హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండొద్దు

- ఏసీపీ కిరణ్ కుమార్

నవతెలంగాణ-బోధన్

ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండవద్దని బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే పిల్లలు, యువకులు చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దని సూచించారు. కాలనీలలోని విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని అన్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు గ్రామ సమీపంలోని చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, యువకులు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ స్థంభాల వద్దకు, ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్‌ఫార్మర్లతో, కరెంటు మోటర్లతో జాగ్రత్త వహించాలని సూచించారు. అదే విధంగా భారీ వర్షం కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని, వాటిని గమనించి వాహనాలను సురక్షితంగా నడపాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 నెంబర్‌కు కాల్ చేయాలని పేర్కొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివనగర్

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజు జయంతి ఉత్సవాల పోస్టర్లను జైగౌడ సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో కామారెడ్డి జై గౌడ సంఘం జిల్లా శాఖ తరపున జరిపిన ఈ పోస్టర్ల ఆవిష్కరణ అనంతరం మంత్రి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవాలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గౌడ సోదరులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు వట్టికుటి రామారావు గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తళ్ళ శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు స్వప్నగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భానుగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బొంబోతుల లింగగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి రవీకుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి సాయిరాంగౌడ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ రామాగౌడ్, జిల్లా యువజన అధ్యక్షులు నరేష్ గౌడ్, మొగ్గుల శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్ గౌడ్, పండరి గౌడ్, సిద్ధా గౌడ్, రంగోలా సుధాకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, దేవేందర్ గౌడ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ పది, ఇంటర్‌ను వినియోగించుకోవాలి

- సర్పంచ్ తిర్మల్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని ఈ విద్య సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ పది, ఇంటర్‌లలో ప్రవేశాలు పొంది తమ తమ ఉత్తీర్ణత స్థాయిని పెంచుకోవాలని సర్పంచ్ తిర్మల్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్య సంవత్సరానికి సంబంధించిన కరపత్రాల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దకొడప్‌గల్ మండల పరిధిలో ఉండి మధ్యలో చదువు మనేషి ఇతర కారణాల వల్ల ఉన్నత విద్యలో అవకాశాన్ని కోల్పోయినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 2018-2019 నుంచి ప్రారంభమైన ప్రవేశాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ఇందులో ప్రవేశం పొందిన పది ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నత విద్యలో కొనసాగుతున్నారని ఓపెన్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ గంగా కిషన్ తెలిపారు. పది, ఇంటర్‌లో ప్రవేశం ఈ నెల జులై 10 నుంచి ప్రారంభమై అపరాధ రుసుం లేకుండా వచ్చే నెల ఆగస్టు 10వ తేదీ వరకు ప్రవేశాలు పొందవచ్చునని తెలిపారు. వివరాల కోసం 9866343898 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, ఉప సర్పంచ్ కొండ విటల్, ఎడ్ల హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వాస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-తాడ్వాయి

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా నీటి సమస్యపై గత 10 సంవత్సరాల నుంచి రోజు ట్యాంకర్లతో నీరు అందిస్తున్నారని, కానీ శాశ్వత



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పరిష్కారం కోసం బోరు ఏర్పాటు చేయలేదని, ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపించాలని విన్నవించారు. అదే విధంగా కామారెడ్డిలో నూతనంగా ప్రారంభించబోయే వైద్య కళాశాలను జిల్లా ఆసుపత్రిలో ప్రారంభించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, కాబట్టి పాత కలెక్టరేట్ భవనంలో ప్రారంభించడం వల్ల విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని విన్నవించారు.

చోరీకి గురైన మొబైల్ అప్పగింత

నవతెలంగాణ-భిక్కనూర్



ఫోన్ అందజేస్తున్న ఎస్ఐ

భిక్కనూర్ మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం ఓ వ్యక్తి మొబైల్ మార్కెట్‌లో చోరీకి గురైంది. బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని చోరీకి గురైన మొబైల్‌ను బుధవారం బాధితునికి ఎస్సై ఆనంద్‌గౌడ్ అప్పగించారు. దీంతో బాధితుడు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ దొంగతనం జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.50555 విరాళం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన అయ్యప్ప ఆలయానికి గ్రామానికి చెందిన చింత ప్రదీప్ రూ.50వేల 555 విరాళం అందజేశారు. బుధవారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి విరాళం అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ చింత ప్రదీప్ ను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, చంద్రశేఖర్, సుంకరి మురళి, గుండోజి రవీందర్, తీగల హరీష్, జగన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీలు ఎన్నికల ఎత్తుగడ్డ

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో వివిధ గ్రామాల కుల సంఘాల భవనాలకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రొసిడింగ్ కాపీలను ఎన్నికల ఎత్తుగడ్డలో భాగంగానే అందజేశారని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడారు. కుల సంఘాలకు ప్రొసీడింగ్ కాపీలతో ఎన్నికల గాలం వేయటమే తప్ప, జరిగేదేమీ లేదని, ఆ కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.


రజక సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలోని రజక సంఘ భవన నిర్మాణం పనులకు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్ ఇవ్వగా సర్పంచ్ శ్రీ సట్లపల్లి సవితగణేష్ ఆ పనులను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘ అధ్యక్షులు మగ్గిడి గంగాధర్ ధన్యవాదాలు తెలిపారుజ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్ నరేందర్, భూషణ్, గంగాధర్, మహేష్ పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి



దరఖాస్తులు స్వీకరిస్తున్నగంగారెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా అందించనున్న డ్రైవింగ్ లైసెన్స్‌ను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని పార్టీ మండల కార్యాలయంలో పలువురు యువకుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, మండల యూత్ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, ఉపాధ్యక్షులు బండెల్ రాజు, మండల యూత్ సభ్యులు శ్రీనివాస్, శ్రవణ్, అక్షయ్, శ్రీనివాస్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షులుగా బాలాజీ పటేల్



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

బీజేపీ మండలాధ్యక్షులుగా బాలాజీ పటేల్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతారకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలో ఉన్న బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసిమెలసి పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

సీజనల్ వ్యాధులపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు తీవ్రమవుతుండడంతో సీజనల్‌గా వస్తున్న వ్యాధులకు సంబంధించి ఏ రకమైన సమస్య ఉన్న ప్రజలందరూ ఐడీఓసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. దీనికోసం 9390653962 అనే ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. వర్షాలు తీవ్రంగా కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాల్లోనే ప్రజలంతా కూడా అప్రమత్తమై ఎటువంటి వ్యాధులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేదా సమీపంలోనీ ఆరోగ్య ఉప కేంద్రాలు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రపు నరేష్, ఎంపీటీసీ తలారి బాబురావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. గొల్ల నాగయ్యకు రూ.14వేలు, చీల నర్సయ్యకు రూ. 15వేలు, గోసంగి దుర్గయ్యకు రూ. 14వేలు, గోసంగి శంకర్‌కు 16వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్కోల్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఒంటరి హన్మండ్లు, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పులి వసంత, మండల సోషల్ మీడియా నాయకులు మఠంల నాగేష్, సామాజిక కార్యకర్త పులి సాగర్, బోయిడి సాయిలు, సట్ల బాలయ్య పాల్గొన్నారు.

ఓటు ప్రాథమిక హక్కు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు స్థానిక ఓటర్లకు ఎన్నికల సమయంలో ఓట్లు ఎలా వేయాలో, ఓటును ఏ విధంగా వినియోగించుకోవాలో అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంగారాం ఓటర్లకు తమ ఓటు హక్కు గురించి తెలియజేశారు. ఓటును అమ్ముకోకుండా నిజాయితీతో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు ప్రాథమిక హక్కుగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజారెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, బిల్కొలు, పంచాయితీ సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని 1000 పడకలకు పెంచాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 1000 పడకలకు, బోధన్ జిల్లా ఆస్పత్రిలో 250 పడకలకు పెంచాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి బుధవారం నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో వై.ఓమయ్య, పి.సుధాకర్, ఎండీ.హైమది, భాగ్యలక్ష్మి, నరసయ్య, స్వరూప కార్మికుల బృందం ఆస్పత్రి ఆవరణలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రితో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి, నిజామాబాద్ జిల్లాతో పాటు కామారెడ్డి జిల్లా, నిర్మల్ జిల్లా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల వారు వైద్యం కోసం వస్తున్నందున అవుట్ పేషంట్ (ఓపి), ఇన్ పేషంట్ (ఐపి) సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ వారికి పని భారం తగ్గించాలని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఒక నెల వేతనాన్ని వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం నెలకు 15,600 ఇవ్వాలని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి అందరినీ రెగ్యులర్ చేయాలని, కార్మికులందరికీ జాతీయ, పండగ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని మంత్రిని కోరారు.

ఎస్ఐని సన్మానించిన సర్పంచులు

నవతెలంగాణ-మోపాల్



ఎస్ఐని సన్మానిస్తున్న సర్పంచులు

మండలంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎస్సై మహేష్‌ను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఇందూరి సిద్ధార్థ సర్పంచుల ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ.. పోలీసులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ కొందరు మాత్రమే మనసులో నిలిచిపోతారని, అటు వంటి వారి ముందు వరుసలో ఎస్ఐ మహేశ్ ఉంటారని అన్నారు. ఇంక ఉన్నత పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ఐ మహేశ్ మాట్లాడుతూ సొంత మండలంగా భావిస్తున్నానని, ఈ మండలం తో విడదీయరని బంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజల తో మంచి అనుబంధం కొనసాగిందని అన్నారు. నూతన ఎస్ఐ రామ్‌ను కూడా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ కమల నరేష్, సర్పంచులు ముత్యం రెడ్డి, శ్రవణ్ సాయ రెడ్డి, కొల గంగాధర్, లత బుషాన్, కృథం రవి, పోలీస్ ఏఎస్ఐ రమేష్, సర్దార్ సింగ్, సింబ్బంది పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్‌కు మంచి డిమాండ్

- బ్యూటీ పార్లర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- చీఫ్ మేనేజర్ ఎస్బిఐ ఎఓ శాంసన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బ్యూటీ పార్లర్‌కు ప్రస్తుతం మార్కెట్లో చాలా మంచి డిమాండ్ ఉందని ఇలాంటి శిక్షణ లను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ మెనెజర్ ఎస్బిఐ ఎఓ శాంసన్ నిజామాబాద్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ అధ్వర్యంలో బ్యూటీ పార్లర్ శిక్షణా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ ఈ శిక్షణా ద్వారా ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు ప్రతి ఒక్కరూ మేకప్ చేయించు కుంటున్నారని వివరించారు. ఇంట్లో ఉండి చేసుకోవడానికి స్వంత కాళ్లమీద నిలబడి ఎదగడానికి చాలా చక్కని అవకాశం అన్నారు. ఆర్‌ఎస్‌ఈటిఐలో నిర్వహిస్తున్న శిక్షణలు నాణ్యతతో నేర్పిస్తున్నారని, ఈ సంస్థలో నేర్చుకున్న ఎంతో మంది మహిళలు నేడు జీవితంలో చాలా చక్కగా స్థిరపడ్డారని వివరించారు. శిక్షణ అనంతరం బ్యాంక్ ద్వారా రుణసదుపాయం కూడా కల్పిస్తున్నట్లు డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ రామకృష్ణ, నవీన్, రంజిత్, ప్రణీత, తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఏసీపీ

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరించిన జగదీష్ చందర్ బుధవారం ఇంచార్జ్ సిపి ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిర్విరామ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సిపికి పుష్పగుచ్ఛం అందజేశారు.

భీంగల్ ఆర్టీసీ డిపోను పూర్తిస్థాయిలో ప్రారంభించాలి

నవతెలంగాణ-భీమ్‌గల్



మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ డిపోను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం భీంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భీంగల్ డిపోను తిరిగి ప్రారంభం చేస్తామని మంత్రి చేసిన ప్రకటన అంతా డ్రామా అని కొట్టిపారేశారు. మండల ప్రజల చిరకాల కోరిక అయిన డిపోను పూర్ణ ప్రారంభం చేస్తానని మాట ఇచ్చిన మంత్రి తొమ్మిది ఏండ్లు గడుస్తున్నా డిపో ప్రారంభం కొరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. డిపో కొరకు ధర్నా చేస్తామని బీజేపీ చేసిన ప్రకటన తోనే అధికార పార్టీలో కదలిక వచ్చిందని అన్నారు. డిపో సాధనకు ధర్నా చేస్తామని వస్తున్న బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం శోచనీయం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని గుర్తించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భీంగల్ ఆర్టీసీ బస్ డిపోను పూర్తి స్థాయిలో ప్రారంభం చేయకుండా డ్రామాలు ఆడేందుకు ప్రయత్నం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, డిపో ప్రారంభం అయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు మూలిగే మహిపాల్, బీజేపీ నాయకులు యోగేశ్వర్ నర్సయ్య, ఏలేటి రమేష్, లక్ష్మణ్ గౌడ్, కనికరం మధు, బేల్దారి నవీన్, చిన్ని నర్సయ్య, హకీమ్, సంధ్య రాజు, రవి, బాలకిషన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజీ కీలకం

- టీయూ రిజిస్ట్రార్ ఎం యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి

భారతదేశ అభివృద్ధిలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కీలకమని, దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలు ప్రధాన భూమిక పోషిస్తాయని, దానికి యువ విద్యార్థులు, మేధావులు ముందుకు వచ్చి పరిశోధనలు కొనసాగించాలని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అనే అంశంపై జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి హాజరై మాట్లాడారు. భారతదేశ అభివృద్ధిలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కీలకమని పేర్కొన్నారు. భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలు ప్రధాన భూమిక పోషిస్తాయని వివరించారు. దానికి యువ విద్యార్థులు, మేధావులు ముందుకు వచ్చి పరిశోధనలు కొనసాగించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆర్థికంగా సహకరించడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలు ముందు కోస్తున్న యని తెలిపారు.కార్యక్రమంలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ అంశంపై తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టు సైంటిస్ట్ డాక్టర్ రాధిక వంగాల ఇంటె లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, పేటెంట్స్, కాపీ రైట్స్ విద్యార్థులు ఎట్లా సాధించాలో వివరంగా తెలిపారు. కొత్త కొత్త ఆవిష్కరణలతో భారత దేశ విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలనే అంశంపై సుదీర్ఘంగా వివరించారు.అతిథిగా డాక్టర్. శాంతా కుమారి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ విషయంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సమావేశాన్ని తెలంగాణ యూనివర్సిటీ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వి.వాసం చంద్రశేఖర్ సమన్వయం చేశారు. ఫార్మాస్టికల్ కెమిస్ట్రీ విభాగ అధ్యాపకులు డా.శిరీష బోయపాటి, డా. మవురపు సత్యనారాయణ, డా. ప్రసన్న శీలా, అధ్యాపకులు డా.రామేశ్వరరెడ్డి, రమ్యశ్రీ, నర్సయ్య, డా.అపర్ణ పాల్గొని పలు అంశాల పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఉపయోగాలతోపాటు నూతన ప్రాజెక్టుల ఆవశ్యకతను, ప్రాజెక్టులు పొందే మార్గాలను ప్రాజెక్టులకు అయ్యే ఖర్చులను మంజూరు చేసే సంస్థల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తప్పిపోయిన పిల్లలను గుర్తించాలి

- అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి

తప్పిపోయిన పిల్లలను గుర్తించాలని అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళ శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్‌పై సమీక్షా సమావేశం బుధవారం అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ.. తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలతో పనిచేయిస్తున్న యాజమాన్యాలను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు కచ్చితంగా బడిలో ఉండేటట్లు చూడాలని అన్నారు. పిల్లలతో భిక్షాటన చేయిస్తున్న, పని చేయిస్తున్న వీధి బాలలను గుర్తించి వారిని బడిలో పంపించాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా ఇప్పటివరకు 52 మంది పిల్లలని గుర్తించడం జరిగిందని, పిల్లలు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్ బి తెలిపారు. జిల్లాల్లో 3 డివిజన్లో మూడు టీంలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు బస్టాండ్, రైల్వే స్టేషన్ మార్కెట్లలో ఈ టీంలు తిరుగుతూ పిల్లలను పనిలో పెట్టుకున్న హెూటల్లు కానీ, దుకాణాలు, బైక్ మెకానిక్ షాపులను గుర్తించి వారి పైన కార్మిక శాఖ తరపున చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమీక్షా సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్, డిఎంఅండ్‌హెచ్‌ఓ సుదర్శన్ ఏహెచ్‌టియు ఇన్చార్జ్ గోపీనాథ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ యోహాన్, బాల్ రక్షా భవన్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, డిసిపిఓ చైతన్యకుమార్, పోలీసు కార్మిక శాఖ, డీసీపీయూ చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ



పనులు ప్రారంభిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో మండల కేంద్రంలోని జంగల వారి సంఘానికి 5 లక్షలు, జక్కని వారి సంఘానికి నాలుగు లక్షలు, నేరెళ్ళ సంఘానికి 5 లక్షల రూపాయలు సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంతో బుధవారం బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం,ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,ఎంపీటీసీ జక్కని మధుసూదన్,బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సున్నపు అంజయ్య,ఏర్గట్ల పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య,ఆయా సంఘాల పెద్ద మనుషులు,సభ్యులు పాల్గొన్నారు.

కవయిత్రి ప్రణవికి అరుదైన అవకాశం

27న కవితా సంపుటి పాలకంకులు ఆవిష్కరణ

నవతెలంగాణ కంఠేశ్వర్



నిజామాబాద్ జిల్లాకు చెందిన యువ కవయిత్రి మాదాస్త ప్రణవికి అరుదైన అవకాశం లభించింది. ఆమె రచించిన తొలి కవితా సంపుటి పాలకంకులు పుస్తకాన్ని డాక్టర్ సి.నారాయణరెడ్డి సతీమణి పేరుట ఏర్పాటు చేసిన సుశీలా నారాయణరెడ్డి స్మారక ట్రస్టు ప్రచురించి ఈ నెల 27న తెలంగాణ సారస్వత పరిషత్తులో డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ బుధవారం తెలిపారు. మహిళలను సాహిత్య రంగంలో ప్రోత్సహించడానికి ట్రస్టు ప్రతి సంవత్సరం కవయిత్రుల పుస్తకాలను ఆవిష్కరిస్తున్నారని, ఈ సంవత్సరం నిజామాబాద్ కు చెందిన మాదాస్త ప్రణవి రాసిన పాలకంకులు కవితా సంపుటి ఎంపిక కావడం పట్ల హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘన పురం దేవేందర్, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తదితరులు అభినందించారు. గతంలో మాదస్త ప్రణవి హరిదా రచయితల సంఘం యువ పురస్కారాన్ని, రోటరీ క్లబ్ యువ సాహిత్య పురస్కారాన్ని అందుకున్నది.

సీడీపీ నిధులు మంజూరు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల బాల హనుమాన్ మున్నూరు కాపు సంఘం భవనం నిర్మాణం కొరకు 10 లక్షల రూ.లు ఎమ్మెల్యే కోట సిడిపి నిధులు బుధవారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరు చేశారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,సభ్యులు బొల్లం నరేందర్,కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD

ABR No. 83 of 2023

Between:
M/s.Mahija Chit Fund (Indur) Pvt. Ltd., Nizamabad represented by its Foreman Mr.B.Komaraiah
.. Disputant

And

A.Ambaji Naik and others
.. Opponents

To.
Opp.No.3 R.Diwakar S/o.Kishan, aged about 55 years, Occ:Service, Asst. Admn. Officer, O/o.L.I.C. Of India-Nizamabad. Cell No. 9441952671.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 09.08.2023 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //

Sd/-
Deputy Registrar of Chits/Arbitrator, Kavitha Complex, Nizamabad.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JFCM JUDGE AT: NIZAMABAD

COS.No. 268 of 2020

Between:-
Kaudapu Lavanya @ Padma.
..Plaintiff

AND

Syed Maqbool and others
...Defendants

Syed S/o Syed Ahmed, age 56 years, Occ: Agriculture, R/o. H.No.7-2, Binola village, Navipet Mandal, District Nizamabad.

Take notice that my client has filed a suit for cancellation of preliminary decree of OS.No.374/2008 on the file of this Hon'ble court in OS.No. 268/2020 on the file of II ADDL. JFCM JUDGE, Nizamabad, number of times notices were sent to you, but you returned as unserved, for which my client has taken steps, so as a means of substitute service of serving notice on you, please take notice that the matter is posted on 11.8.2023, so please be present either in person or through pleader, failing which, the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

Dt.25-07-2023
Nizamabad.

T. GANGADHAR, D. VENU& Advocates, Nizamabad.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- I ADDL. JUDICIAL FIRST CLASS MAGISTRATE AT NIZAMABAD

O.S. No 48 of 2020

Between:
Sri. Pembarthi Srinivas S/o Sri P. Sayanna and another
...Plaintiffs

And

Smt. Teeneti Vijaya Laxmi and others
...Defendants

To,
1. Smt. Anampally Vanitha W/o A. Ravinder, aged about 45 years, Occ: Housewife, R/o H.No.6-2-303, Opp. Women's College, Kanteshwar, Nizamabad. **Def-3**
2. Sri. Bonthapalli Guru Prasad S/o Sri Ambapathi, aged about 63 years, Occ: Agriculture, R/o H.No.11-2-53, Kanteshwar, Nizamabad. **Def-7**
3. P.V. Mohan Rao S/o Anjaiah, aged about 75 years, Occ: Agriculture, R/o H.No.5-4-46/2, Dwarakanagar, Nizamabad. **Def-10**
4. Sri. S. Limba Reddy S/o Sri Ram Reddy, aged about 77 years, Occ: Agriculture, R/o H.No.5-4-62, Saraswathi Nagar, Nizamabad. **Def-11**
5. Sri. V. Goverdhan Reddy S/o Venkatram Reddy, aged about 77 years, Occ: Agriculture, R/o H.No.5-4-30, Saraswathi Nagar, Nizamabad. **Def-12**
6. Smt. Zarina Banu W/o Abdul Khader, aged about 63 years, Occ: Housewife, R/o H.No.3-8-764/2, Quilla X Road, Nizamabad. **Def-15**
7. Sri. Devenaplli Hanumanth Rao S/o Linga Rao, aged about 81 years, Occ: Business, R/o H.No.4-5-85, Road No.2, Saraswathi Nagar, Nizamabad. **Def-17**
8. Sri. A. Vamshikrishna Reddy S/o A. Janardhan Reddy, aged about 43 years, Occ: Business, R/o H.No.11-1-1852, Maruthi Nagar, Kanteshwar, Nizamabad. **Def-18**

...Defendants

Please take notice that the above mentioned plaintiffs Sri. Pembarthi Srinivas S/o Late Sri P. Sayanna and another have filed The above suit for Declaration and Perpetual Injunction and also For others consequential reliefs against you Which is pending on the file of Hon'ble I Addl. Junior Civil Judge-cum- I Addl. Judicial First Class Magistrate at Nizamabad., and though the Summons and Notices were sent to you several times, but in spite of sending Summons and Notices to you, you have wantonly evading to receive the Summons and Notices sent through the Hon'ble Court. Hence the Hon'ble Court was pleased to order for service of Summons/Notices by substitute service of Publication against you i.e., the defendants No. 3, 7, 10 to 12, 15, 17 and 18.

Therefore, you are hereby informed to appear before the Hon'ble Court of I Addl. Junior Civil Judge-cum- I Addl. Judicial First Class Magistrate at Nizamabad., on 02-08-2023 at 10.30 a.m., in person or through Advocate and file objections if any or else the matter will be decided Ex-Parte.

//BY ORDER OF THE COURT//
THROUGH :-

B. KRISHNANAND
B. SHIVA SWAROOP,
B. VASANTH, P. RAJU.
ADVOCATES- NIZAMABAD.

IN THE COURT OF CIVIL JUDGE DIVISION DEGLOOR Regular Civil Suit No.182/2017

TO,
7A.Sonu.Tejabai w/o. Ananda Rehere, Age:25 Yrs.Occu:H.H. R/o. Kamareddy (Telangana)

Whereas Venkat Piraji S/o.Sambha ji Surywanshi, age-53, Accu-Service .R/o. Vazarg a, Tal. Degloor, Dist. Nanded At present R/o. Kandhar, Tal. Kandhar, Dist.Kandhar & Other has instituted a suit against you for you are hereby summonsed to appear in this Court in person, or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on 22th the day of August, 2023 at 10:30 O'clock in the noon, to answer the claim; (and further you are hereby directed to file on that day a written statement of your defense and to produce on the said day all documents in your posses-sion or power upon which you base your defense or claim for set-off or counter- claim, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defense or claim for set-off or coun-ter-claim, you shall enter such doc-uments in a list to be annexed to the written statement).Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence. Given under my hand and the seal of the court, this 28 th day of June, 2023.

By Order Asstt.
Supdt Civil Judge Jr. Div.Degloor

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD

ABR No. 81 of 2023

Between:
M/s.Mahija Chit Fund (Indur) Pvt. Ltd., Nizamabad represented by its Foreman Mr.B.Komaraiah
.. Disputant

And

D.Sridhar and others
.. Opponents

To.
Opp.No.2 A.Nanda Kishore S/o.Gangadhar, aged about 46 years, Occ:Service, Conductor-2, (Staff No.677194), TSRTC-Banswada Depot, Dist:Kamareddy. Cell No.9492211752.
Opp.No.3 K.Raghu S/o.Balaraju, aged about 41 years, Occ:Service, Police Constable-2153, Police Station- Nasurllabad, Mdl:Nasurllabad, Dist:Kamareddy. Cell.No.9492051456 & 8688405836.
Opp.No.4 L.Srikanth Reddy S/o.Parva Reddy, aged about 46 years, Occ:Service, Examiner (Jr.Asst), O/o. Junior Civil Judge Court-Banswada, Po & Mdl: Banswada, Dist:Kamareddy. Cell.No.9866362641.
Opp.No.5 K.Santosh S/o. Rajamouli, aged about 42 years, Occ:Business, R/o.H.No.1-4-102, Main Road, Po & Mdl:Banswada, Dist:Kamareddy.Cell.No.984932446 6.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 09.08.2023 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //

Sd/-
Deputy Registrar of Chits/ Arbitrator, Kavitha Complex, Nizamabad.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE AT NIZAMABAD

I.A. No 306 of 2023
IN
A.S. No 64 of 2018

Between:
Smt. Gundla Maddhepally Chinna Gangubai
Petitioner/Appellant/Plaintiff

And

1.Sri. T. Umesh Kumar and another
Respondents /defendants

To
1.Mayuri D/o Late Umesh Kumar age 39 years occ: private employee
2.Madhuri D/o Late Umesh Kumar age 36 years occ: private employee Both are R/o H.No. 6-2-418 Subhashnagar, Nizamabad

Where as above named Petitioner/Appellant has instituted Appeal against your father namely Umesh Kumar, during the pendency of appeal, he died, you are only legal representatives to him, Legal representative petition filed against you, you are hereby summoned to appear in this court in person or by Pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall be accompanied by some other persons able to answer all such questions on the 16th day of August 2023 at 10.30'oclock in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you lead to rely in support of your defense. Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined in your absence.

//By the Order of the Court//

J.Venkateshwar B.com.LLM.
And
N.Santosh
Advocates
H.No 6-14-32
Namdevwada, Nizamabad
Cell No. 9866228425

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN

E.A.No.7 OF 2023
IN
E.P.No. 34 OF 2019
O.S.No. 30 OF 2006

BETWEEN:
Sri. Jilkar Madhava Rao, S/o. Sayanna, Hindu, aged about 71 years, Occ; Agriculture, R/o.H.No.4-67, Amdapur (v) of Bodhan, Dist. Nizamabad, T.S.
...Petitioner/D.H.R.

AND

Suryakanth, (died). Lrs.
1)**Smt. Laxmi** W/o. Late Suryakanth, Hindu, aged about 65 years,Occ: Housewife R/o.H.No.2-6-433, Narsi Road Bodhan.
2) **Smt.Radha** D/o. Late Suryakanth, Hindu, aged about 45 years,Occ: Housewife R/o.H.No.2-6-433, Narsi Road Bodhan.
2) **Srinivas** S/o. Late Suryakanth, Hindu, aged about 40 years,Occ: Business, R/o.H.No.2-6-433, Narsi Road Bodhan.

Proposed Respondents/Proposed Lrs. of JDR.

Take notice that the above E.A. is posted for your appearance i.e. Proposed Respondents No.1 & 2 on 01-08-2023 before the Sr. C.J. Court Bodhan at 10:30Am, for bringing you both on record, as Lrs, in E.P.No.34/19, in the place of deceased Suryakanth, who was the JDR in the above E.P.

You the proposed Lrs. No.1 and 2, i.e. 1) **Smt. Laxmi** 2) **Smt. Radha**, are hereby informed to appear before the Sr.C.J. Court Bodhan on 01-08-2023 at 10:30Am, failing which the matter will be heard and decided as per the law.

//By order of the court//

Date: -07-2023.

Place: Bodhan

.K. Dattatri Rao
Advocate-Bodhan.